


## ఆలయ నూతన కమిటీ ఎన్నిక



వివేకానందనగర్ డివిజన్ పరిధిలో చైతన్యనగర్ శ్రీ నాగదేవత అమ్మవారి ఆలయ నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. కమిటీ చైర్మన్‌గా నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బాలరాజు, వైస్ చైర్మన్లుగా కృష్ణంరాజు, యాదగిరి, జాయింట్ సెక్రటరీ నర్సింహచారి, కోశాధికారి ఉమాపతి, సత్యనారాయణ ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని సభ్యులను అభినందించారు. అనంతరం ఆలయ అర్చకులు నటరాజ శర్మ కమిటీ సభ్యులకు వేద ఆశీర్వచనం అందించారు. – మియాపూర్, జనవరి 3

# కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే.. కార్పొరేటర్లు



బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు నర్సింహ యాదవ్, శిరీష, సబీహాబేగం తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ/బాలానగర్/అల్లాపూర్/మియాపూర్, జనవరి 3 : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సన్నద్ధం కావాలని, నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లకు మంత్రి కేటీఆర్ సూచించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీషాబాబూరావు, సబీహాగౌసుద్దీన్, మహేశ్వరీశ్రీహరి, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, డైరెక్టర్ బొట్టు విష్ణు లు ఉన్నారు.



కేటీఆర్‌తో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



కేటీఆర్‌తో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

## బాలానగర్‌లో వ్యక్తి అదృశ్యం



ఇసాక్ నవీన్ దీప్

బాలానగర్, జనవరి 3 : దవాఖానలో ఉన్న స్నేహితుడి తండ్రిని చూసి వస్తానని వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్ రాంరెడ్డినగర్‌లో నివాసముంటున్న ఇసాక్ నవీన్ దీప్ (38) 2019 కొవిడ్ సమయంలో జాబ్ పోయింది. అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉంటున్నాడు. గత నెల 22న అనారోగ్యంతో దవాఖానలో చేరిన స్నేహితుడి తండ్రిని చూసి వస్తానని తెల్లవారుజామున 1 గంటలకు చెప్పి వెళ్లాడు. అప్పటినుంచి ఇంటికి రాలేదు. బుధవారం భార్య కృపారాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.










# ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ



కేపీహెచ్‌బీ కాలనీలో ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతల పంపిణీలో కట్టా నరసింగరావు, శంకర్, రఘురామ్, సత్తార్ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 3 : అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం ట్రస్ట్ ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ హిందూ సేవా సమితి అధ్యక్షుడు కట్టా నరసింగరావు మాట్లాడుతూ.. అయోధ్యలో భగవాన్ శ్రీరాముడి భవ్యమందిర నిర్మాణానికి సమస్త సమాజం నుంచి విరాళాలు సేకరించడం జరిగిందని.. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులంతా విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కొల్లా శంకర్, సత్తార్, సత్తిరాజు, మహేశ్, రఘురామ్, వరలక్ష్మి, దుర్గా, సుజాత, శాంత, రేణుక, నాగలక్ష్మి, లక్ష్మి, సువత్సల తదితరులన్నారు.







# బెటాలియన్‌లో టీఎస్‌ఆర్టీసీ కానిస్టేబుల్స్ శిక్షణ



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కానిస్టేబుల్ బేసిక్ ఒరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం బుధవారం కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో ప్రారంభమైంది. బెటాలియన్ కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డార్టక్ వీ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విధుల పట్ల క్రమశిక్షణ, సమయపాలన, సేవాభావాలు అలవరుచుకోవాలన్నారు. వృత్తిని ప్రేమించినప్పుడే విజయవంతంగా ముందుకుసాగుతారన్నారు. శిక్షణలో 80 మంది పాల్గొనగా, వారిలో 32 మంది మహిళలు, 48 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ కే సుబ్రమణ్యం, బీ రామకృష్ణ, ఎస్ కృష్ణ కాంత్, టీఎస్‌ఆర్టీసీ ఈడీ (అడ్మిన్) మహంకాళి, మెడికల్ ఆఫీసర్ కోర్సు కో –ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతిభాపూలే, అసిస్టెంట్ కమాండెంట్స్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

– కొండాపూర్, జనవరి 3










